# మండు వేసవి...

ప్రచండ భానుడికి తామేమీ తీసిపోమని ప్రళయ ఝుంఝూ మారుతాల్ని మరీచిక వీచికల్తో పోటీపడి వీస్తున్నాయి వడగాలులు. సూర్యుడి కఠోర తీక్షణ వీక్షణాలకు తాళలేక భూమి కన్నీరు రేపునిధార పోస్తోన్నాందే, అది ఆవిరి రూపంతో ఆకాశంలోకి దూసుకెళ్తోంది.

ఊత కర్ర చేత బట్టుకుని, నడిబజార్లో, ఎర్రనెండలో ఎవరికోసమో ఎదురు తెన్నులు చూస్తోందా ముసలవ్వ! పైన మాడు చుర్రుమంటోంది. క్రింద కాళ్ళు మంటలెత్తుతున్నాయి. ఆమెలో చలనం వుంది. తనలో తానే గొణుగుతోంది. తల పైకి చీర చెంగును లాగింది. తునాతునకలైనట్లున్న చెప్పులమీద అతికష్టం మీద



# కడుపు తీపి

సర్దుకు పెట్టుకుండాలని ప్రయత్నం చేస్తోంది

ఎంతో ఆశగా, ఆత్రుతగా ఎదురు చూస్తోందామె

ఎవరి కోసమో ?!

అటుగా వస్తోన్న పోస్టుమాన్‌ని చూశాక ఆమె కళ్ళలో ఆనంద రేఖలు వెలిగాయి కాయలుకాచిన కన్నుల్లోనుండి బయల్పడిన కాంతిరేఖలవి!

"ఉత్తరాలేమీ రాలేదవ్వా!" అనుకుంటు సైకిల్‌తో తుర్రుమన్నాడా పోస్ట్‌మాన్

ఇంతసేపు తనుపడ్డ కష్టానికి ఫలితం వుంటుందనుకున్న ఆమెకు నిరాశే మిగిలింది

"అయ్యో! రానేలేదానాయనా? " అంది అవమానంగా నిట్టూరుస్తూ

"హుఁ ఏం పాటో నాయనెట్టున్నాడో, ఎన్నికష్టాలు పడుతున్నాడో ఏకవున్నాడో . ఎలానెగ్గుకొస్తున్నాడో వుట్టి అమాయకుడు ఎన్ని ఇబ్బందులలో ఏమో ఉత్తరాలేయడానికయినా తీరికుందో లేదో. "

ఎక్కడో దూరాతి దూరంగా వున్న కొడుకు గురించి ఆమె అంతరంగం పరిపరి విధాల బాధపడుతోంది

కాల చక్రం అదే పనిగా గిర్రున తిరిగిపోతుంది ఆగని కాలానికై ఆరాటంగా అర్రులు చాస్తూ అదే పనిగా పరుగెత్తుతున్నాయి ఎన్నెన్నో జీవితాలు!

ఋతు గతుల్, ప్రాకృతిక వికాస ఘృశల్ రొటిన్‌గా సైక్లిక్ ప్రాసెస్‌లో తమ డ్యూటీగా తిరుగుతూనే వున్నాయ్!

కుండపోతగా కురుస్తున్న వర్షం ఆగిపోయింది పర్జన్య గర్జలింకా విన్పిస్తూనే వున్నాయ్ మిళుక్, తళుక్ మని మెరుపులు ఛూక్, ఝుణక్ మంటున్నాయి రోడ్లవెంట వర్షపునీరు కాలువలై పరుగెత్తుతోంది

రివ్వున వీచే చల్లగాలికి ఒళ్ళు జివ్వుమంటున్నా, తపతప పడుతున్న తుంపరకు మేని తడిసి పోతున్నా, నెత్తికి కొంగును గట్టి, చేతను కర్రను బట్టి అదే పనిగా చూస్తోందా అవ్వ-దూరంగా దారివెంటే-

వర్షపుకోటు వేసుకుని సైకిల్‌పై వస్తూన్న పోస్ట్‌మానని చూడగానే సంబరపడిపోయింది అవ్వ, "కనీసం ఈ రోజైనా తన నిరీక్షణ ఫలించకపోదు " అనుకుంటూ

"ఏమీలేదవ్వా! వుంటే ఇస్తానుగా?!" అనుకుంటూ వెళ్ళిపోయాడు పోస్ట్‌మాన్

బాధగా తల వ్రాల్చుకుంది అవ్వ కళ్ళుమూసుకుంది నిస్తేజంగా మనసొకమారు గజిబిజి ఆలోచనలకు కళ్ళెంవేసి స్థబురాలయ్యింది అప్రయత్నంగాఅడుగు

శివం

వెనక్కేసింది ఆవెంటనే దుఃఖం గుండె ల్లోంచి ఉబికి ఉబికి వచ్చింది కన్న కడుపు శోకమేదో కంటినీరై గుంటలు పడ్డ చెంపలవెంట జారింది మనసు మళ్ళీ ఆలోచించడం మొదలెట్టింది

ఈ కల్లోలపు వర్షాకాలం కుంభ వృష్టి తుఫాను బీభత్సాలు ఎక్కడె వరున్నారో ఎవరికీ తెలియరాదు నాయ నెట్లున్నాడో ఎంత కష్టంగా బయట తిరుగు తున్నాడో ఏం తింటున్నాడో సమాచారమే తెలియకుండే...అయ్యో.!''

ఆమె మౌన రోధనకు అంతేలేకుండా పోయింది.

శీతగాలి అతి లాఘవంగా వీస్తోంది.

కుంపటికడ కూర్చున్న అవ్వ ఆనం దంగా పరిపరి విధాల ఆలోచిస్తోంది. మాటిమాటికి లేచివెళ్ళి గోడకు తగిలించి వున్న ఫోటోల్ని బుడ్డిదీపం వెల్తురులో ఆపేక్షనిగా చూస్తూ... ''నా య నా... నాబాబూ''...అనుకుంటోంది.

చేత్తోకొడుకు ఫోటోని తాకి తలని నిమురుతున్న ఆనందాను భూతిని పొందు తోంది.

కొంగున కట్టుకున్న ఉత్తరాన్ని తీసి ఆదేపనిగా ముద్దుపెట్టుకుంది.

ఏదో గుర్తొచ్చిన దాన్లా కాగుల్లో దాచిన మూటల్ని విప్పి, సంతృప్తిగా శ్వాసపీల్చి మళ్ళీ సర్దేసింది.

నింగి కెగిసిన చందమామ సైతం అవ్వ పెదవుల మీద చిరునవ్వు అమృత మనుకుంది మెరిసే వెన్నెల సైతం అవ్వ కళ్ళ కాంతికి అబ్బుర పడింది.

అవ్వ ఇంటి చుట్టూ పూలచెట్లను ప్రేమగా నిమిరింది. పడిచుట్టూ చెల్లా చెదురంతా తీసేసి శుభ్రంగా ఊడ్చింది

చాలా కాలం నుండి తన యెదుట లేని తన ముద్దుల కొడుకు త్వరలో తన ముంగిట వ్రాలబోతున్నాడని తెలిసి నప్పుడు అవ్వసంతోషం అవధులు దాటింది ఆమెహృదయంలో ప్రేమ సాగ రం హోరుగా పొర్లింది

అవ్వ ఉత్తరాన్ని పరికించి చూసి మళ్ళీమళ్ళీ ముద్దాడింది ఆరోజు

ఎప్పటిలాగే ఉత్తరం కై ఎదురు చూస్తోన్న అవ్వకు నిరాశ దరి జేరలేదు. ఉత్తరం తెచ్చిన పోస్ట్‌మాన్ చదివి మరీ వెళ్ళాడు. ఇంకొ నెలరోజుల్లోకు కొడుకు తన వద్దకు వస్తున్నాడుట-అదీ విషయం. పరవళ్ళు త్రొక్కిన సంతోషంతో అవ్వ ఆ వార్తను వాడంతా మ్రోగించింది. తన కొడుకును చూడాలని ఉబలాట పడ్తోన్న బంధువులందరికీ ఆ విషయం ఎరుక పరిచింది.

అరుదుగా వస్తోన్న అతగాడి దర్శన భాగ్యం గురించి తెలిసి ఆ ఇఖ్ఖ పుల కించి పోయింది.

అవ్వకదలికల్లో చైతన్యం వెల్లి విరు స్తోంది. కొడుక్కి ఇష్టమైన రకరకాల తినుబండారాలెన్నో చేయడం మొదలె ట్టింది. ''దేశం కాని దేశంలో వుంటు న్నాడు...ఏం దొరుకు తాయో...ఏం తింటున్నాడో ఏమో...'' అనుకుంటూ.. గోరంత ముద్దలంటూ ఆప్యాయంగా కొడుక్కి తన చేతుల్తో తినిపించిన కాలాన్ని కళ్ళమీద నెమరేసుకుంటూ... పలురకాల తినుబండారాల్ని బహు ప్రేమగా తయారు చేస్తూ...

''తోడెవరున్నారో లేరో...ఒకింటి

వాన్ని చెస్తే ఎచ్చుహా ముచ్చటా తీరి పోవు..." అనుకుంటూ వుంటే, దూర మయిన దగ్గరి చుట్టం పిల్ల "లక్ష్మి"ని తన కొడుక్కిస్తామంటూ వచ్చిన చంద్రన్న గుర్తుకువచ్చి... కొడుకువచ్చే సరికి వాళ్ళను కూడా రమ్మని వ్రాసింది.

అవ్వ సంతోషానికి అంతే లేదు-రేపే తన కొడుకురాక ముసలి తల్లి ఒడలంతా పులకరింతల్లో పునీతమైపోతుంది. చుట్టు ప్రక్కల వాళ్ళంతా సత్యంని చూసే అదృష్టంకై ఎదురుచుస్తూ వున్నారు.

ముద్దుగా ముస్తాబైన ఆ ఇల్లు స్వాగత సందేశాన్ని ఆదేపనిగా సాగనంపుతోంది.

బోసిపోయిన ఆ ఇల్లు రేపు సందడిలో కళకళలాడుతుందని తోచి ఆ వ్వ ఆనందం అంబరాన్నికెగిసింది.

ఆరోజు రానే వచ్చింది.

పదేపదే దారివైపు చూస్తోంది అవ్వ. ఇంట్లోపలురకాలు వస్తువుల్ని తట్టి లేపుతోంది.

గంట... రెండు గంటలు... రోజు గడిచి పోయింది.

కొడుకు రానే లేదు.

"ఏమాయెనో, కొడుకు రాలేదు?" అని పరిపరి విధాల బాధపడి శోకతప్తతి అయ్యిందా తల్లి.

ఎదురు చూసిన వాడ వారికి నిరాశే ఎదుట నిల్చింది.

కొడుకు ధ్యాస మీద గతాన్ని నెమరేసు కుంటూ మథన పడుతోన్న అవ్వను సమీపించి,

"క్షమించవ్వా! సత్యం వాళ్ళఇల్లు ఇదేనా?" అని అడిగాడు రాజేష్.

"అవునయ్యా! ఎవరు మీరు." అన్నది అవ్వ.

"మీరు సత్యం తల్లిగారా? నమస్కారం సత్యం రావాలి కాదా, వచ్చాడా?"

"రాలేదు...మీరు...."

"నేను సత్యం మిత్రున్ని నాపేరు, నేనూ ఒకేచోట చదువు కున్నాం, ఒకేలా బ్రతికాం, వాడు అన్నందుకు మన్నించండి, మాది అంత ప్రాణ స్నేహం..."

అవ్వ ఆప్యాయంగా అతని కేసి చూసింది-తనకొడుకంత వున్నాడు. ముఖంలో చిరునవ్వు, అచ్చు అతడి లాగే...అవ్వ మనసు పురి విప్పిన నెమలిలా విప్పారింది. కళ్ళలో మెరుపు కాంతులు విరిశాయి-మాతృప్రేమ. ఆంతరాంతరాల్లోంచి పొంగి పొర్లింది. ఆ అనుభూతితోనే ఆతన్ని సమీపించి నుదుటిపై చుంబించి అక్కున చేర్చుకుంది.

"సత్యం నీప్రాణమైతే ఆ సత్యం నువ్వేరా...రా నాయనా ఎట్టా వున్నావో, ఏమో...వాళ్ళకు నీళ్ళిచ్చింది.

రాజేష్ ఆమె చూపించిన వాత్సల్యానికి కొంతకంగారు పడి, తొట్రుపడ్డా ఆ అనుభూతిని బయట పడనీయలేదు. అవ్వకు అనుగుణంగా ప్రవర్తించడానికి సిద్ధమయ్యాడు.

అవ్వ త్రాగడానికి మంచి నీరిచ్చింది

తన కొడుకొస్తాడని ప్రేమగా చేసి వుంచిన తినుబండారాలన్నింటినీ, ఒక్కొక్కటే ముందుంచింది. రాజేష్ తను తినలేనని ఎంత వారించినా, ఎంత ప్రాధేయ పడినా—

"తిను కొడుకా, తిను...ఇది కన్న తల్లి కడుపు తీపి నాయనా ..ఈ చేయిని

వారించకు...." అంటూ అందించింది

"అవ్వా!" అన్నాడు రాజేష్ అంత గొప్ప ప్రేమాను భూతిని భరించ లేక,

"మాతృత్వం వత్సల్యంలో భ్రాతృత్వం నీకుంది కొడుకా...

సత్యం వస్తాడని ఎన్నాళ్ళుగానో ఎదురు చూసి, ఇలా సిద్ధం చేస్తే వాడి రాక నిరాశగానే మిగిలింది. నీవైనా ఈ సంతృప్తిని నిలువనీయి నాయనా..."

అవ్వ కొసరి కొసరి తినిపిస్తూనేవుంది.

రాజేష్ గారాబు చేస్తూ, గతాన్ని కెలుకుతూ ఆరగిస్తూ వున్నాడు.

'బిడ్డా-సత్యం ఎందుకు రాలేదో నీవైనా చెప్పగలవా?'

"చెప్ప లేదమ్మా. ఉత్తరాలు బాగనే వ్రాసేవాడు కానీ ఎందుకో చాలా రోజుల్నుండి వ్రాయడమే లేదు. ఈమధ్య తను వస్తున్నాడని, తప్పకుండా వచ్చి కలువమని వ్రాస్తే వచ్చాను. ఎందుకు రాలేదో...?"

"వ్చ్...వాడి ధోరణి మారిపోయింది. ఎక్కడి చదువులో పాడు చదువులు-చదివిన కాలంలో కూడా నాదగ్గర లేడు బిడ్డడు. ఉద్యోగం అంటూ వచ్చింది. అదీ అంతే...ఎడతెగని చదువేంటో కానీ వాడి ధ్యాస ఎప్పుడూ చదువే...ముసలి తల్లి ఏడ్చి చస్తుందన్న జాలి అయినా వాడికి-లేదు కనీసం ఉత్తరాన్నైన వ్రాయడు. పిల్లలిద్దరూ పట్నంకే పోయిరి-ఒంటరిగా బిక్కు-బిక్కుమని బ్రతుకు తున్నా నిక్కా...వస్తానని ఆశ పెట్టితీరా రానే లేదు చూడు..."

అవ్వ ఆవేదనకు తల్లడిల్లి పోయాడు రాజేష

కళ్యాణిఖని
తేదీ 31-12-83

డియర్ సత్యం,

నేనెంత అదృష్ట వంతున్నంటే, ఈ ప్రపంచంలో బహుశా నాకన్నా అదృష్ట వంతులు వేరొకరు వుండరు. ఉద్యోగ రీత్యా నేనిప్పుడు మీఊర్లోనే వున్నాను

కన్న తల్లిని చిన్న వయసులోనే పోగొట్టుకున్న నేను, ఎంతో పెద్దయ్యాక ఈనాడు ఓతల్లి "కడుపు తీపి"ని పంచుకుంటున్నాను. ఆ తల్లి ఎవరో కాదు నీ తల్లియే. తల్లి ప్రేమకు దూరమై బ్రతికే, నీ దురదృష్టాన్ని తిట్టుకున్నా, ఆ ప్రేమను పంచుకుంటున్నందుకు నన్ను మనసారా క్షమిస్తావని ఆశిస్తాను.

యువర్స్ బ్రదర్లీ
రాజేష్

ఉదయం ఆరింటికి బయట కెళ్తే, సాయంత్రం ఎప్పుడు తిరిగి వచ్చేదీ తెలియని సత్యం. కాలకృత్యాలకే సహకరించని కాలినడకలు, కంపెనీకి ప్రయాణాలు, ఉద్యోగ బాధ్యతలు, శక్తికి మించిన పనులు, పై చదువులకు పరిశ్రమ, సాహిత్యం. సంగీతం, పరిశోధన, వగైరా బోల్డు దౌర్భాగ్యపు హాబీల్తో అనుక్షణం సతమతమయిపోతున్న సత్యం ఉత్తరం చదివి తల్లి ఫోటో వైపు చూశాడు. తల్లి కళ్ళలోంచి వచ్చిన కరుణ కటాక్ష వీక్షణ కాంతి పుంజాలు గుండెలు తాకి పరమానంద భరితుడయ్యాడు- శుభమస్తు' అనుకుంటూ తన పనిలోకి జారిపోయాడు సత్యం.